**పత్రికాప్రకటన:**

**16.12.2025**

**'మెట్రో' టేక్ ఓవర్ మార్చికల్లా పూర్తి చేయాలి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచన**

హైదరాబాద్ మెట్రో రైల్ టేక్ ఓవర్ ప్రక్రియను ఈ ఆర్థిక సంవత్సరాంతానికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కే. రామకృష్ణారావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యదర్శుల స్థాయి కమిటీ, ఎల్ అండ్ టీ అధికారులతో జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశంలో ఆయన మెట్రో రైల్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ తాజా పరిస్థితిని సమీక్షించారు. ఇరు పక్షాలు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం బదలాయింపు సజావుగా వేగవంతంగా పూర్తి కావాలని సూచించారు. ఈ ప్రక్రియను ఇదివరకటి ఒప్పందాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చేపట్టాలని అయన స్పష్టం చేసారు. రాబోయే వంద రోజుల్లో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. టేక్ ఓవర్ ప్రక్రియ పై ఏర్పాటు చేసిన ట్రాన్సాక్షన్ అడ్వైజర్ ఐడిబిఐ ఈ మేరకు తన నివేదికను త్వరితగతిన పూర్తి చేసి బదలాయింపు ప్రక్రియను పూర్తి చేయాలనీ ఇందులో ఎల్ అండ్ టీ కూడా పూర్తి సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఆ తర్వాత ఆపరేషనల్, మెయింటనెన్స్ కు సంబంధించి ప్రతిపాదనలను రూపొందించాల్సిందిగా హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఎండీ శ్రీ షెర్ఫరాజ్ అహ్మద్ కు సిఎస్ సూచించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు (అర్బన్ ట్రాన్స్ పోర్ట్) శ్రీ ఎన్వీఎస్ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ ఎండీ శ్రీ కేవీబీ రెడ్డి, ఐడిబిఐ అధికారులు, హెచ్ఎంఆర్ఎల్ చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్ శ్రీ డీవీఎస్ రాజు, అధికారులు పాల్గొన్నారు.

**Press Note**
**16.12.2025**

## ‘Metro Rail’ Takeover to be Completed by March’2026:

## Chief Secretary Sri K. Ramakrishna Rao

The Chief Secretary of Telangana Sri K. Ramakrishna Rao, has directed that the process of taking over Hyderabad Metro Rail from L&T be completed by the end of the current financial year.

Reviewing the latest status of the takeover in a high-level meeting with the committee of secretaries and officials from L&T, the Chief Secretary emphasized that the transfer must be carried out smoothly and expeditiously, in line with the agreement reached between both parties. He clarified that the process should proceed without any hindrance to existing agreements and instructed that planned actions be taken systematically over the next 100 days.

The transaction advisor, IDBI, has been asked to finalize its report at the earliest to facilitate the completion of the takeover. The Chief Secretary further stated that L&T must extend full cooperation in this process. Following the takeover, Hyderabad Metro Rail Limited (HMRL) Managing Director, Sri Sarfaraz Ahmad, has been directed to prepare proposals related to operations and maintenance.

The meeting was attended by Advisor (Urban Transport) to the Govt of Telangana Sri NVS Reddy, Special Chief Secretary Sri Vikas Raj, L&T Metro Rail Hyderabad Limited MD Sri KVB Reddy, officials from IDBI, Chief Electrical Engineer, HMRL Sri DVS Raju and senior officers of HMRL.

<<>>


&
HYDERABAD METRO RAIL LTD.


HYDERABAD AIRPORT METRO LTD.
&
HYDERABAD METRO RAIL LTD.
HYDERABAD
METRO RAIL
GOVERNMENT OF TELANGANA